పులికంటి కృష్ణారెడ్డి

# ఇరుకుమాను



అమ్మామ్మా .... అయ్యాయ్యా

సేతిలో వస్లుండే వొక్కసెణ వట్టా బెట్టండి

ఈ మాటట్టా సెవులో యేసుకోండి।

నా మణుసెబ్బిట్లోన్ని ఊకతావుండాది మం దేసి కాల్చినట్టు నా గుండె మండిపోతా వుండాది. నిలిసిన సోట నిలబళ్ళేక, కూసున్న సోట కూసోలేక ఏఁవిజెయ్యాల్నో తోసకుండా తోసిండి పెయ్యి లేకుండాతికముక పడ్తావుండి। ఎవుతో సెప్పుకోమంటావ్వెప్పుండి?–

సెప్పినా యినిపించుకునే వాళ్ళెవురు? ఇన్నా- 'యిదో యిట్టా బోరా ఎదవా!' అని సెప్పేనాదుడెవురు? ఆ మాత్రం సెవుల్లో యేసుకునే నాదుడుంటే నాయట్టాటోళ్ళ బతుకు లెందుకిట్లా తెల్లార్తింది?

నా ఎర్రిగాలా? నేఁవిలి కంట్లో నీళ్ళు గార్తే యాటకాడికేఁవన్నా ముద్దా? వేఁవిలి కంట్లో నీళ్ళు జూసి యాటగాదే నీళ్ళుగారిపోతే



సిన్నప్పుడు యిస్కూలికి బొమ్మని మానాయినెంతో సతపోర్తే- నే నిసికిలికి పోయ్‌నానంట. అట్లాడకునేదానికి. పలకా బలపెత్తకో రాంటే నాకు నేనుగా పోయి రెడ్డోరింట్లో పేడతట్ట నెత్తికెత్తుకున్నానంట. సిన్నప్పట్నుండి రెడ్డోరిల్లంటే నాకంత గురి. అందుకే....

వాటిఁట్లో ఏట్సొగే పొడుకోవల్ల అందుకనే ఎవురి ముకం వాడు సూసుకుంటాడు

ఎవురి సుకం వాడు సూసుకుంటే తప్పెట్టా అవుతుంది?

సేసుకున్నోరికి సేసుకున్నంత.

సెడ్డోరికి పుట్టిందే పాపి..

నా కర్మిట్టాగారిం: కాలిట్టే నా మణుసిట్టా సికా వుండాలి నా గుండిట్టా మండిపోతా వుండాలి ఎవురో జెప్పుకోవల్ల?

ఒకలొక మణిసి కాడ యింకొక మణిస్తో ఎందుకు జెప్పుకుంటాడు. బాద్దీరే దానికి బాద్దీరాలంటే యినే వోళ్ళకు బాదకలిగేట్టు సెప్పాలి ఏద్వే వాళ్ళ సూసి నవ్వే వాళ్ళుండే ఈ లోకంలో అదేవంత సిన్నవనా?

అయితే యింకెట్ట?

అయితే యింకెట్ట? యింకెట్ట? అని [illegible]గులాటు వర్తానే నాయట్టాంటి ఎదవలు ఎట్టా కాకుండా పోయినారు. అడుగు ముందు కేస్తే యేంవో? ఎన్యుక పోతే యేంవో? నోర్దెరిస్తే ఏంవవుతుందో? తెలకక పోతే ఏంవవుతుందో? అని వాళ్ళో సేతులు పెట్టు కోని కండ్లల్లో నీళ్ళు తుడ్సుకునేదాని గూడా కాత గాకుండా సతంవతపై పోతుండారు నేనూ ఆ కొమ్మలో రెమ్మనే కదా? ఆ ఎన్నులో గింజినే కదా? దాకు మాత్రం నోరెట్లాడుతుంది?

పెద్దోళ్ళన్నారు ఒకే. అబ్బోతా. బాద మూసిపెట్టుకుంటే పాసిపోతిఁది మణుసు పాసి పొయ్యిందంటే మణిసి నసించిపోతాడు. అంతుకే సెప్పుకోవల్ల ఇనే వోళ్ళు లేక

పోతే సేవో పెట్టుకు జెప్పు. అడివిలో పుట్టకు జెప్పు. అది గూడా కాకపోతే యింట్లో గోడకు జెప్పు? అ?

అయ్యలారా? అమ్మలారా?

సెయ్యెత్తి మొక్కుతా వుండా. నా కు తోచ్చినట్టు సెప్తావుండా.

మీరందరూ.

పాలన్నం తినే పరమాత్ములు. మంచి సెడ్డ తెల్సిన మహాన్నబావులు?

ఇనండి. తూజెహా? యీడెంత? యీ ఇనే బాద ఎంత? యీడ్జెప్పేదేంది? యినేదేంది?' అని కొట్టిపారేయద్దండి. మీ కూ



బిడ్డూ పావలుండారు. మీ బిడ్డల్లో నేనూ ఒక బిడ్నను కోండి. సెప్పేదంతా యిని నా త్తప్పుంటే సెప్పు సేతికి తీసుకోండి

నా పేరెంగటయ్య!

ఏ వూరంటారా? ఊరూరికీ ఒక పేరుండాది. అయితే మా వూరికి మాత్రం లేదు. ఇదేంది చిత్రంగా వుండాదే? అంటే ఏఁవీలేదు. ఊరూరికీ ఒక పేరున్నట్టే ఊరూరుకీ కూతి దూరాన ఉడ్డగా సదిరపై పూరికొంపలుంటాయి అదేవూరైనాగానీ-ఆ వూరిపేరుకు 'మాలాడ' అని మూడచ్చిరాల్దగిలిస్తే అదే పేరు. అట్టాంటిదే నా వూరిపేరు గూడా. ఇనాలంటే అబ్బెం తరం లేదు సెప్తానినండి.

మాది "పైడిపల్లి మాలాడ".

ఆ వూరిపేరు మిందనే మా తాతలు బతికినారు. వాళ్ళ తాతలూ బతికినారు. నేనూ బతకతావుండాను. ఆ మాలాళ్ళోనే! అదే పూరింట్లోనె.

పూరిల్లయితే మాత్రఁవేఁవి, రొండంకణాల ఎడం, మూడంకణాల పొడుగు, మా ముతాతల కాలంలో ఎట్టుంణ్ణిందో యేఁవోగానీ మా తాతల కాలంలో బెమ్మాండంగా వుణ్ణిందంట. మా తాత యిండ్లు గప్పేదానికి ఆ పాయ్‌కటో పేరుపోయ్‌నోడు. తిట్టుడు పలక తాతబట్టి ఆయనిల్లెక్కితే యీగెజారి పడేంతసుద్దంగా కప్పేవాడంట, ఆ దినాల్లోయేఁవుండాది? పరిగుట్ట కెక్కిదిగితే మొలెత్తు బోద కసువు గంట్ల గంట్లుగా పెరిగుండేదంట! ఇంటిల్లిపాదీ రొండు దినాల దివికి పోయొస్తే- మూడంకణాలింటికి బోదకసువు యిను మిక్కులయ్యేదంట. అప్పుడూళ్ళో పూరిండ్లే, మాలాళ్ళో పూరిండ్లే. ఊరూ మాలాడ కల్పి ఆడివిమింద కెగబడ్తే కూడా బోదకసువు పఁవిసేసికాదంట. ఇప్పుడూళ్ళో మిద్దిళ్లంయినాయి. అయినా పది పరుగుల దూరం బోయినా పల్లగుట్టుకోను పోసపిక్కనంటా వుంది. ఎట్లా దొరికితిందిలే! ఎవుడుబడ్తే వాడు అడ్డవాపులేకుండా అడవల మిందబడి పెట్టే జేవను. తెగనరికేస్తావుంటే అడువులన్నీ పేను గొరిగిన తల్లుమాదిరై పోయ్‌నాయి.

ఈ పూరి కొంప మిందింత బాగోతం జెప్పాల్సిన పనుండేదేగాదు. బిడ్డకు పెండ్లి పెట్టుకోకుండా వుంటే-మా తాత యింతెంత సుద్దంగా కప్పుకున్నాడంటే. మా నాయిన తరంలో యిల్లెక్కాల్సిన పనే లేకపోయింది. నా తరంగూడట్టా గడ్చిపొయ్యేదీ: లేదంటే నాలుగు సినుకులు గాల్తేనె కాసింతిబ్బంది. అప్పుడు గూడా యేఁవుండాది? ఇంట్లో ఒకపోకుప్పగా పడుండే పట్టె. పట్టిపిడ్తను, బొన్న. మూకుణ్ణి ఆ దొగిటా దొగిచేసేస్తే సరిపోతింది. ఇప్పుడట్టాగాకపాయ, నాకు బుద్దెల్సినాక నాయింట్లో జరగతావుండె సుబకార్యాలు నాయ. అయినో శ్ళె లెత్తి సూపించకుండా సేద్దాఁవనాళ. అందుకే యింటిమిందట్టా వొచ్చిందీ పొయ్యిందీ పరిసూద్దాఁవంటే- మోపు బోదకసువు దొరికేటుంది? సావుజంపు అయింది. అదిగూడట్టాపోనీ!- బోదకసువుగాకుంటే వరికసువవుతుంది. బిడ్డనూ పేదానికి కానం బట్లోళ్ళొస్తానన్నారు. వాళ్ళంతో యింతో ఎనులుబాటు వెన్నాళు. బిడ్డకు మూతీ ముక్కుసక్కంగా వుండాదని మునావ పణ్ణారు. వాళ్ళొస్తే కాసింత మరేదగాసూడల్ల గదా? సూద్దాఁవంటే కొంపలో పిడికెడొల్ల గింజిల్లేవు. పంగటోసలిబిందో కెలికి వచ్చి వోళ్ళ మొకాన కొడ్తావంటే. ఎర్తిగా వుంటుంది. ఏంజెయ్యాల్ల మీరే జెప్పండి?.

ఏఁవీ సెయ్‌లేవనుకున్నెప్పుడు నా మాది రోళ్ళకు కాతయిందొగిచేపవి. కలిగి వోళ్ళ కాళ్ళు పట్టుకునేది.

ఎంచిసూస్తే కానం బట్లోళ్ళొచ్చే దానికి మూడుదినాల్లేదు. నాకా ఎవకా ముందెవురూ లేరు. అన్ని పన్లూ నేనే జూసుకోవల్ల. ముందుగా మూడు గుంటాల వడ్ల గింజలు కొంపజేర్తే మల్లెట్టన్నా అవుతిందని ఊరిమింద బణ్ణా

సిన్నప్పుడు యిస్కూలికి బొమ్మని మా నాయినెంతో పతపోర్తే-సెనిపికెలే పోయినా నంట. ఆట్లాడుకునేదానికి పలకా బలపెమ్మెత్తుకోరాంటే-నాకు సెనుగా పొయ్యి రెడ్డోరింట్లో పేడతట్ట నెత్తికెత్తుకున్నానంట. సిన్నప్పుట్నుండి రెడ్డోరిల్లంటే నాకంతగురి. అందుకే అట్టాయిట్టా తిరిగి సూడకుండ అడికె





ఇదే!

సాపేక్ష సిద్ధాంతం గురించి వివరించమంటే ఐన్‌స్టీన్ ఈ ఉదాహరణ చెప్పేవాడు.

"ఓ అబ్బాయి తన ప్రియురాలి సమక్షంలో కూర్చుంటే గంట ఓ నిమిషంలా గడుస్తుంది. అదే కాలుతున్న పెనంమీద కూర్చుంటే నిమిషం ఓ యుగంలా అనిపిస్తుంది. ఇదే నే కనిపెట్టిన సాపేక్ష సిద్ధాంతం"

-కిషన (హైద్రాబాద్)

రికార్డ్ —సాయికృష్ణప్రసాద్





## దర్‌వాజా

హైదరాబాదు వచ్చింది ఓ అమెరికన్ యువతి. ఓ భారతీయుని ఇంట్లో అతిథిగా వుంది.

ఓరోజు ఆమె బాత్‌రూమ్‌లో స్నానం చేస్తూ "దేర్‌వజ్ ఎ కూల్‌దే" అని పాడడం మొదలు పెట్టింది.

అతను ఆదుర్దాగా తలుపు కొట్టాడు. అతను ఆ పాటని దర్వాజా ఖోల్‌దే అన్నట్టు అర్థం చేసుకున్నాడు.

—కేశవ (హైద్రాబాద్)

హాయ్‌నా.

రొండు సేతుల్నెనక్కించి అరిసేతుల్ని కోటగూర్చి ఆ కోట్లో తలకాయి పెట్కోని వరండాలో వాలుకుర్చీ మిందవొణుకోనుంది రెడ్డమ్మ. నన్జూస్తానె కాలెత్తి కాలిమిందేసి. 'ఏఁవిరా ఎంగిటిగా! శానాదూరఁ వొచ్చేసినావే?' అనడిగింది.

నేనంటే వల్లమాల్నని మానం రెడ్డెమ్మకు. నన్జూస్తానే. 'రారా! రారా ఎంగిటిగా! నీమాటే అనుకుంటావుంటే-నువ్వే వచ్చేసినావు. విండానూరేండ్లురా!' అని పిల్చేది. ఆ మాటల్తో నేను మెలికలిరగతానిలబడ్తే-యింట్లో గొడ్డలెచ్చి పేతికిచ్చేది. పొయ్యిలేకి పేళ్ళు సీల్చిచ్చేవాణ్ణి. కాందారం సేతికిస్తే నీళ్ళు జేదేవాణ్ణి. రెడ్డోరింట్లో నువ్వు నీళ్ళు జేత్తావా? అని సందేహపడబాకండి. నేను పేత్తావుంటే-రెడ్డెమ్మ ఆ పక్కన్నిలబడుకోని తూకంది పోసుకునేది. నిజం జెప్పొద్దూ!-రెడ్డమ్మ మొకం జూసుకుంటా శాదబాయిలో సాదు లేకి సుక్కనీళ్ళు లేకుండా పేది పొయ్‌మంటే పోసేసేవాణ్ణి. ఆఁవెగూడా ఎనకా ముందు సూడకుండా-కుండడుగ్గీకి నాలుగు దోసిళ్ళ పద్దినీళ్ళుగూడా పోసేది. అట్టాంటి రెడ్డమ్మ 'శానాదూగిఁవొచ్చేసినాఁవే?' అనేకుందికి మాట శానాదూరం బొయ్యింది. అయ్‌నా యేంజెయ్యాల్ల? మినకరిస్తా నిలబడుకుంటి.

"ఏఁవిసంగతి సెప్పరా ఎగింటిగా?" అనింది రెడ్డెమ్మ.

"బిడ్డకు పెండ్లి పెట్టు[illegible]మ్మా."

ఆ మాట సెవిని పడేకుందికి సివ్వలా ముందుకు లేసింది రెడ్డెమ్మ. అరిసేతుల్నట్టానే కోటగూర్చి కాలిమిందకాల్ని పట్టుకునింది అప్పుడు సూడల్ల!- రెడ్డెమ్మ మొకంలో నిజంగా సెండుమల్లెలే పూసినాయి. నాకు శానా కుశాలయింది.

"ఎక్కడిగా సంబందం?"

"శానంబట్ల మాలాడనుంచమ్మా!"

"కొత్త సంబందఁనా? పాత సంబందిఁవా?"

"కొత్తదేనమ్మా!"

"అదే యీ పొద్దు నీ మొకంజూస్తానే అనుకున్జా-ఏందోయి పేన వుందాలని" ఆ మాటంటా రెడ్డెమ్మ ముసిముసిగా నవ్వతా వుంటే నేను కూడా ముసిముసిగా నవ్వతా వొచ్చిన పనవుతుందనుకున్జా. అందుకే- 'ఏం కావాల్రా ఎంగిటిగా!' అనడిగితిందేఁవో అని ఎదురుసూసినా. రెడ్డెమ్మ వాలుకుర్చీలో వాటంగా ఎనక్కి ముందుకూగతా వుండేదే గానీ నోర్దెరిసడగలా. ఎంత సేపనెదుర్జూసేది? నేనే కలగజేసుకున్జా.

"రేపులేదెల్లుండి శానంబట్లోళ్ళొస్తా వుంతరమ్మా పిల్లదాన్ని సూసేదానికి. కొంపలోపిడికిడొడ్లగింజిల్లేవు. సంగటోసలి బింబ కెలికేద్దాఁవంటే సంగటంగా వుండాది. ఒక్క మూడు గుంచాలొడ్లు కొల్చియ్యండి. ఏదో ఒక పన్జేసి పెల్లబెడ్తా!"

సేతులు పిసుక్కుంటానే సెప్పాల్సింది చెప్పేసినాను.

గలగల నవ్వింది రెడ్డెమ్మ!


"నీ సేతికడ్డంలేదు సూసుకోరా ఎంగిటిగా, ఇదిగా వొక్క గింజిలేదు. గాదెల్లోబోసి మెత్తేసుండావు. దరజ్జూస్తేనా అగ్గిబడి పోతా వుండాయి. అమ్మబోతే అడవి. కొనబోతే కొరివి. ఏంజెయ్యమంటావు సెప్పు? మెత్త ల్దీసేదానికెట్లవుతుందిప్పుడు? తీసినప్పుడు కావాలంటే తీసకపోదూలే మూడు గుంచాలు కాకపోతే ఆరు గుంచాలు "యాడికిపోతాయ్!"

అదీ నిజవే. ఒక్కపూటిడుపు లేకుండా బానకు బాన్నోలి పండించిన పంటాయె. ఒగిటికి సగంగా దారబొయ్‌మంటే ఎవరు మాత్రం దార పోస్తారు, నాకవసరఁవొచ్చిందని మత్తేబుల్ని మెత్తుల్ది మంటే తీస్తారా,

ఇటనుకునేకుందికి నాకు నోర్రాలా! ఈణ్ణేయిట్టయితే యింకెట్లబ్బా? అనుకునేకుందికి మెడకాయి మిందతలకాయినిలబళ్ళేదు. ఇంకాడ నిలబళ్ళేకుండా నేరుగా ఎగీదిలో ఎర్రఁవనాయుడింటి కెలబాన్నా!

ఎర్రఁవనాయుడోళ్ళకు యేడెనిమిది మడకల సేద్దిం, నాలుగు కీనీరు బానలకింద ఏక సదరంగా బాఁవులు. బాయి బాయికీ కరంటు మిసిను. మిసిన్లెప్పుడు జూడు తిరగతానే వుంటాయి. ఇరుగాలా పంట పండతానే వుంటింది. దినఁవ్వూ పదిగై మంది కూలోళ్ళకు తక్కువ లేకుండా పన్జేస్తానే వుంటారు. ఆ యింట్లో పొయ్యిమింద బాన కిందికి దిగదు. పండిందొండిందే! వార్చిందోర్చిందే. తినోళ్ళు

పెళ్ళి —వేణు



తినేసి పోతావుంటే వచ్చినోళ్ళు తింటావుండా ల్సిందే! ఆ యింట్లో అడుగుపెత్తే ఏ పనీ శాతగాని ఎఱ్ఱిముండగ్గూ ఏదోవొకపని సేద్దాఁ వనిపిస్తుంది. ఆ యింట్లో దూళ్ళకు ముగుజింబ రాలు మొదలుకోని ఎద్దలకెంటికిదారాల్దాకా పేడుందా! అండగొట్టి అడుసు దున్నిండి మొదలుకోని పైరుగోసి తాలుగొట్టేదాకా పన్నే సుండా! నేనంటే నాయుడిగ్గాని నాయుడమ్మ గ్గాని శానా యిష్టం.

వేనా యింట్లో అడుగుబెట్టేటప్పటికి ఆప లేళ దాట్తావుండాది. యాడోళ్ళాడ పన్లమింద పొయ్‌నట్లుండారు. ఇల్లు బిసురోమనుండాది. సావిట్లో నిలబడుకోని నాయుడు నాయుడమ్మతో సరసఁవాడ్తావుండాడు. నన్జూస్తానే నాయుడమ్మ నవ్వేతా యింట్లోకి జారుకునింది.

నాలో నేన్నవ్వుకుంటా తలంచుకోని నిఁల బడుకున్జా :

"ఏఁవిగా ఎంగటా? యాళగానేళకాడ దిగ బడివే? ఏంకత?" అదొక మాదిరిగా నానుసూ అడిగాడు నాయుడు.

సెప్పలేక సేతులు పిసుక్కుంటావుంటే—

"ఒరె నీ యమ్మనుగొట్ట! రానూవొస్తివి. మీయమ్మనుతరఁవనూ తరివేస్తివి గుటకలు మింగాల్సింది నేనైతే నువ్వెందుకురా నసగతా వుండావ్? నల్లబడేటప్పుడు బాన వగలేస్తివి కదగా నీయమ్మ యిల్లామల్లినాయాలా?" అని మిద్దెగిరి పొయ్యేటట్టు నవ్వేతావుండాడు నాయుడు.

సెయ్‌రాని తప్పుజేసినట్టు నేనెంతో గుట కిలు మింగతానే వుండాను.

నాయుడ[illegible]తా మల్లా సావిట్లో కొచ్చింది.

"అదునూపొదునూపొయ్‌నాక నా మొగుడ గాయిసేద్దిగాడన్నట్టుండి యవ్వారం. యాళాపాళాలేని సడపాలు పాడ్పాడుగనీ... ఆడికి నిలుపు" అని నాయుడమ్మ కోపం జేసుకున్నట్గానే కొసిరి కొసిరి సూసింది. ఎఱ్ఱఁవ నాయుడు జెఱిపోతు మాదిరి మెలికల్దిరిగిపొయ్ నాడు. నేనూ మెలికల్దిరిగి పొయ్‌నా వచ్చినేళ బాగుండాదని.

"ఆయన్తేంగనీ....వచ్చిన వన్జెప్పు—ఎంగటిగా" నాయుడమ్మ అడిగింది.

సెప్పినాను.

నాయుడిరగబడి నవ్వేతా

"ఊరికే అన్నారంటా మీకంతాబుద్ధుండేది మేకాళ్ళల్లోనే. అట్టబొయ్యిసూళ్ళా నుడికయ్యిల మింద తాలు. యాడ్డాడపడుండాది. దినాని రవై ముప్పై మంది కోతకోస్తావుండాది సూళ్ళా? కండ్లు పొబ్బినాయా నీకేఁవన్నా? ఇప్పుడొడ్ల గింజలు కావాలని యింటికాడి కొచ్చినావే?"

నవ్వేతానే మెత్తమెత్తగా నాలుగంటించి నాడు నాయుడు.

"నువ్వెజెప్పేది బలేగుండాదే! పావం. వాడవసరంవాడిది. పాతొడ్లేఁవన్నా వుంటా యనుకోనుంటాడు. ఉణ్ణీ కట్టాయిట్టా అయ్ పొయ్యి నాయని వాడికేవన్నా వాసనగొట్టిందా? వాణి షుందట్టాయిప్పకపడ్తావుండావే? ఆయన్తేంపవిగని ఎంగటయ్యా తాలుగొట్టే టప్పుడు రాబోరా కళ్ళానికి. రొండు తూఁవుళ్ళ గాకపోతే వందుం పట్టకపోదువు. నీ కిస్తే యాడికిబోతాయ్?"

యాళకానేళకాడ ఎనకాముందూ సూడ కుండా వాణికంలో పుల్లయినానని నాయుడెగి రెగిరి పడ్డా—నేనంటే నాయుడమ్మకు శానా యిష్టం. అడ్డంజెప్పే మణిసిగాదు. ఇంతకూ నా తల్రాతట్టా రాసిపెట్టుంటే ఎవురేంజేస్తారు?

అణ్ణుంచి ఎలబారొస్తావుండా. కడపదాటి అడుగు బయటపెట్తావుంటే 'ఓరెంగటా! పిల్దానికి పెండ్లి బెమ్మాండంగా జెయ్యాలే!' అంటా పడిపడీ నవ్వేతా వుండాడు నాయుడు.

ఎలిక్కి పాణంపోతావుంటే పిల్లిసెలగాటఁ వాడిందట! యియ్యపోళ్ళు బిడ్డన్జూసే దాని కొస్తావుంటే—నాలుగు మెతుకులు వార్చిపెట్లేని బేవార్సప్పుండా కొడుకును. పెండ్లెట్లాబెమ్మాం డంగా జేస్తాను?

ఇట్లానుకుంటానె ఆ ఊళ్ళో ఎక్కిదిగని కడప లేదంటా ఎక్కిదిగినా. యాడికిపొయ్‌నా పొద్దెదురే! నా ఎఱ్ఱికాని రెడ్డోరు నాయు డోళ్ళంటే ఆ పాయికట్లో పేరెత్తినోళ్లు. ఆ యిండ్లల్లో ఎలికల్నడిగితే సెప్తాయి ఎన్నేండ్ల గింజలిరు వుండేది. అట్లాంటి సోట్నే బతు కారూ మూడైతే యింకేడికి బోవల్లి.

ఇదంతా అయ్యేపనికాదనుకున్నా. ఎట్టన్నా



## రిపోర్ట్

సీత గీత గొడవపడ్డారు. రిపోర్టివ్వడానికి పోలీస్టేషను కెళ్ళారు. అక్కడకూడా రిపోర్టు రాయడానికి నేను ముందంటే నేను ముందని గొడవ పడ్డారు.

"చూడండి. నేను వయస్సులో పెద్దవారికి ప్రాధాన్యం ఇస్తాను. మీలో ఎవరు పెద్దో వారు ముందు రిపోర్టు రాసివ్వాలి" అన్నాడు సబ్ఇన్స్పెక్టర్.

అంతే. ఇద్దరూ మౌనం వహించారు కొంచెంసేపు ఒకరిమొఖా లొకరు చూసుకుని రిపోర్టివ్వకుండానే వెళ్ళిపోయారు.

—సిరాజ్ (జనగామ)

అన్యాయం

—సాయికృష్ణప్రసాద్





## జ్యోతిషం

జ్యోతిష్కుడి దగ్గరకెళ్ళాడు జ్యోతిష్యంమీద నమ్మకంలేని సింగినాధం.

"జరుగుతున్నది, జరిగేది చెప్ప గలరా?" అడిగాడు ఏడిపించడానికి.

"ఓ...తప్పకుండా" అన్నాడు జ్యోతిష్కుడు.

"అయితే నేను మీకు డబ్బిస్తానో లేదో చెప్పండి చూద్దాం" అన్నాడు సింగినాధం

ఓ క్షణం ఆలోచించి జ్యోతిష్కుడు "మీరు డబ్బు ఇవ్వరు" అన్నాడు

అతను తప్పకుండా ఇస్తాడు అని)

—ఎ. విక్రమసేనరావు (మంథని)

జేసి కోవిటి సిద్దయ్య కాళ్ళో సేతులో పట్కోని నాలుగు పొళ్ళు నూకలీపకపోతే ఆ పూటకట్టా సుట్టుపట్లుగా పరిపోతాయనుకున్నా.

అంగిడోళ్ళ సందులో కోవిటాయి నింటికి పొయ్నా :

అంగిడి మూసేసి యీదిలో తిన్నె మింద రొండు సేతులు నెత్తినబెట్టుకోని కూచ్చోమండాడు కోవిటాయిన. ఆయన మొకం జూస్తే నాకే ఏడుపొచ్చేటట్టుగా వుండాది. ఇంకేం వనడిగేది ? అడిగేదానికి నోర్రాకుండా అట్లానే నిలబడుకుణ్ణా. నేనొచ్చినపని తెల్సుకుణ్ణాడాయిన.

"ఒరే ఎంగటయ్యా : దొరికి దొరికీ ఈ పేట్లాకోళ్ళకు నేనే దొరికినానుగదరా ? ఎదవ లెదవలు. ఏళ్లేళ్లుగా బేరాల్జేసే ఎదవ లెందరో వుంటె ఉప్పు, మిరపకాయమ్ముకునే ఈ పనికిగా నెదపమింద పడ్డిగదరా? అంగిడి మూసేయమన్రి. పిత్తుకాయితాలు వస్తే అడ్డగాడ్దలు కూడా తిన్నంటాయిరా. కొంపలు మునిగినట్లు ఆసో బోసోమని జపురుకోని సేతి సంచుల్లో కుక్కోని పక్కా షాయిరికదరా ? వొచ్చిన బేరాలు పోతావుండాయి. పీటోటోళ్ళెవురైనా వొచ్చి అంత అప్పోగిప్పో అడిగితే యిద్దామంటే సేతులు కట్టేసినట్లయిపొయ్యింది. ఏం జెయ్యమంటావురా ఎంగటా ?"

ఏడవకుండానే బోరోమని ఏడ్సినాడు కోవిటాయిన.

పాపం. ఆయ బాదాయని.

ఏడస్తావుంటే సూసా నిలబడుకోలేక ఎలబాస్తా నేనూ ఏడస్తా.

"మొగోడూళ్ళోకి పొయినాడు కదా ? ఎట్నో పొకట్ట రొండు మూడు గుంచాలు పొట్టుగింజలు పుట్టించుకోలేకపోతాడా ? ఈ గెండపెట్టా గెడవకపోతిందా ?" అని యింట్లో ఆడది ఎదురుసూస్తావుణ్ణేట్టుంది. నేన్జూస్తానే లేసెదురుగా వచ్చింది మూట దించుకుందావన్న మునాసతో. మాడపొయ్న నా మూతి జూసేతలికి దాని మూతి మూడొంపుల్దిరిగింది.

ఏంజెయ్య మంటారు సెప్పండి ? దాని బాద్దాన్ని

ఆ బాజ్జాళ్ళేక నేనేదో తప్పు జేసినట్లు తలొంచుకోని నిలబడుకుంటే.

"ఏం మొగోడమ్మా ఈ మొగోడు ? ఇరం పరం లేని మొగోడు. పొద్దునకంగా బొయి పొద్దిరిగినాక తిరిగి యిప్పుడొస్తావుండాడు సేతులూసుకుంటా, మల్లా జూడు, ఆ రెడ్డోగన్నా. నాయుడోళ్ళన్నా గెవిన్లో అట్టా నిలబడి గొంతిస్తే సాలు. ఎగబెట్కోని వరిగెత్తాడు. ఇంతకూ దాన్రా తట్లూగాపింది. నాకడు పిట్టాకాల్తావుంది. కోతికయిన గీత సక్కంగా వుండాలంటారు పెద్దోళ్లు రేపులేదెల్లుండి వాళ్లొచ్చేస్తారు. వొచ్చేస్తే యేం జెయ్యాల ? నాతాడుదెంచి వాళ్ళసేతుల్లో బెట్టల్ల."

ఆమాట పెవినిబడేకుండి సురక్కు మనింది. ఇంకాడ నిలబళ్ళేక గిరక్కున ఎనక్కి తిరిగినా మల్లా గబుక్కున సెయ్యి పట్టుకునిందిల్లాలు.

"ఎండనబడి యాడేడ తిరిగితిరిగొచ్చినావో? ఎవ్వరైనా దోసెడు పద్దీళ్ళయినా పోసినారో లేదో, సంగటి కెలికినా గురుగాకుపులగూర బాసినా. అంత గొంతులో యేసుకోని మల్లి కావల్సింటే యాడికైనా బో".

కోపొమ్మస్తే తాడు తెంచేస్తాననేదీ ఆడదే: మణిసిని కదిలీ మెదలకుండా తాడుతో కట్టేసినట్టు కట్టేసేదీ ఆడదే.


ఇనుక్కుంటా నసుక్కుంటా మూకుడు ముందర కుచ్చున్నా

జొన్న సంగటికి గురుగాకు పులగూరకు బలే పక్కంగా ఉంటింది. రొండు ముద్దలంటే లెక్కలేకుండా లగాయించే వోణ్ణి. అట్టాంటి ముద్దనంజేటప్పటికి వొగ్గెండంగడ్డినట్టయింది.

ఇంటి మొగదాల్నే పొకసింత పెట్ట బాగా సిగిరించింది. ఆ సెట్టుకిందొకమంచం. తాతల్లం పాయించింది. దారాలన్నీ బాగా సళ్ళొదిలి పుయ్యాల మాదిరుండాది. దాంట్లో పొణుకొని ముసుగేసుకుణ్ణా.

"రేపులేదెల్లుండి వాళ్ళొచ్చేస్తారు. వొచ్చేస్తే యేం జెయ్యాల? నా తాడ్దెంచి వాళ్ళ సేతుల్లో పెట్టల్ల". ఇంట్లో ఆడది మాట్లే సెవుల్లో తూట్లు పొడస్తావుండాయి. మర్చిపోదావంటే మరుపురాలా కంటిమింద రెప్పట్టా పళ్ళా. ఆ మంచంమిందట్టపొల్లితా యిట్ట పొల్లితా ఎప్పుడు కన్ను మూసినానో నాకే తెల్దు.

ఇంటర్ వ్యూ —వేణు



మెలకు వొచ్చి సూస్తే కప్పిగిటి వద్దా వుండాది.

"జలమ్మ త్తిపుత్తేసరి వొయ్యిందా? కొంచి వయినా సిగ్గూసీవూ వుండక్కర్లా? పొద్దు పుట్టే దెంత సేపు? పొయ్యేదెంత సేపు? ఆ పొద్దట్టా పుట్టి మునిగిందంటే తెల్లార్తది వాళ్ళొచ్చేస్తారు వొచ్చేస్తే యేం జెయ్యల్లి? ఈ మొగోడి నిద్దర కూడా పట్టింది కదమ్మా!"

పెళ్ళో కుండ్లూ సట్లూ కడగతా నమ్మా కడిగేస్తా వుండాది యింట్లోద్ది.

తుండుగుడ్డెత్తి బుజానవేసుకోని ఎలబార్నా

ఆడ తిరిగినా ఈడ తిరిగినా, యాడేణ్ణో తిరిగినా. అట్లా తిరగతావుంటే నమణుసేంవో మరగతానేవుండాది. ఇంట్లోడన్న మాట్లుసెవల్లో గింగురు మంటావుండాయి. ఎంతాలోసించినా యేంవిజెయ్యాల్నో తోసలా. తోసలేదని సేతులు పిసుక్కుంటూ కుచ్చుంటే వొచ్చిన సంబందం సెయ్‌దాటి పోతింది. ఏంజెయ్యల్లి?

అంతలోనే ఎవ్విలొచ్చింది.

అప్పుడు నేను నాగల మిట్టబాయికాడనడస్తా వుండా. అందాకా కండ్లు సించుకున్నా కనబడన్దిప్పుడు కంటి వింటికి కనిపిస్తా వుండాది ముక్కల్దాకా తాగి మత్తుగా తూలి వొకరి మిందొకరు పణ్ణట్టు మళ్ళల్లో వరిపైరు యిరగబడి వాలబడుండాది. కయ్యల మింద నాయుదోళ్ళు కొయ్యించిన వరితాలు వాదెలోదెలుగా పడుండాది. ఇదంతా సూసేకాడికి నామనసులో ఒ కాలోసిన తట్టింది.

ఎవురి కంట్లో పడకుండా రొండు మూడు గుంచాలొడ్లు పులుంకుంటే.

సీసీ: సెయ్ బొయ్యేది సుబకార్నెంవు, సేసేది దొంగతనంవా.

అంతకన్నా పీక్కేని బావిలో దూకి సావచ్చు.

అట్టయితే నూరు బొంకులైనా బొంకి ఒక పెండ్లి జెయ్‌మన్నారు గదా పెద్దోళ్ళు. ఒక దొంగతనం దీనికంటే సెడిపొయ్యిందా?

అట్టనుకుంటే – ఆర్నెల్లి కింద శీపరం వాలింట్లో దొంగలు వడ్డి. పొట్ట పొగులేఇంటిని సుట్టేసిరి. తుపాకుల్జూపించిరి. కదిత్తే కాలస్తావన్రి. దొర్ల మాదిర యినప్పెట్లో బాడ్లూ దుగ్గాండ్లూ దోసకపొయ్‌రి. ఎవురేం జేసినారు? ఆ దొంగతనం కానప్పుడిదెట్లా అవుతుంది?

నా మతి మండిపోనూ ఇదింకా బాగుండాదే. వాళ్ళకు బలవుణ్ణింది. తుపాకులుణ్ణాయి కండ్ల ముందర్నే సెప్పి సేసిరి. నా బోటేరి ముండకేం వుండాది? అవసరం వుండాది. అవసరం వుంటే మాత్రం? కాయికష్టం జేసే జలమాలకు కన్నుగత్తిరించేద్దెలిస్తిందా?

అట్టయితే ఇంకెట్ట?

ఇంకెట్ట? ఇంకెట్ట? అని కుచ్చుంటే తెల్లారి పోతింది. మల్లా తెల్లార్తే వాళ్ళొచ్చేస్తారు, వచ్చేస్తే యేం జెయ్యల్లి? ఎట్నో ఒకట్టు పొరువు కాపాడుకోవల్ల పొరువు కాపాడుకోవంటే పొరువు కోసరం సూస్తే కాదు.



## మంచివాడే ?

ముద్దాయి ముత్యాలు తరపున వాదిస్తున్నాడు లాయర్ రంగనాథ్. తన క్లయింటు మంచివాడని చెప్పడానికి ఇలా అన్నాడు.

"మా క్లయింటు అమాయకుడని చెప్పడానికి కోర్టు రికార్డే సాక్ష్యం. 1979 1980, 1981లో వరుసగా అతను నేరస్తుడు కాదని తీర్పులున్నాయి"

–కృష్ణ (హైదరాబాదు)

దేవుడెట్టన్నా పెట్నీ! మూణ్ణాలుగ్గుంచాలు పులుంకోవాల్సిందే!

జాంవురేత్తిరి కావస్తా వుండాది. ఇంకా ఆడాడా మణిసీమత్రా మెదల్తా వుండారు. అందుకే నాగల మిట్టబాయి గెడ్డమింద కుచ్చున్నా!


నాగల మిట్టబాయి తొవ్వినపుడు ఆమట్టెంతా ఎత్తి ఆ పక్కన్నే పోసినారు. ఎండా కాలం వొస్తే ఆ బాయి అడుగంటితింది. అప్పుడు పూడెత్తారు. ఆ పూట మట్టి కూడా ఆ గెడ్డ మీదనే పోస్తారు. అట్లా పోసి పోసి కావా ఎత్తు లేసిందాగెడ్డ. ఆ గెడ్డమీద కుచ్చోని ఎన్నిట్లో సావుగా వాలబణ్ణ. వరి మళ్ళను సూస్తావుంటే కడుపు నిండి పోతా వుండాది. అంతెత్తులో కుచ్చుంటే గాలి సల్లంగా యీస్తా వుండాది. ఆగాలోటంగా ఆలోసిన్లొస్తా వుండాయి.

నాగలమిట్టబాయి కిందంతా మడి ఎర్రపనాయుదోళ్ళదే. ఆకయ్య లట్టాదాటుకుంటే- రెడ్డోరి మడి.ఆవక్కనే గొల్ల గోయిందుకయ్య. ఆ కయ్యల కవతల్నే అయినేరోళ్ల మడీ.

నాయుదోళ్ళ మళ్ళో అండగొట్టి అడును దున్నింది నేనే! రెడ్డోరికి పైరు నాటించి కలుపు దీయించింది నేనే: గొల్ల గోయిందు కయ్‌లో పైరు పొట్ట కర్ర కొస్తావుంటే–సీడ తగిలిందని యేడస్తా వుంటే-మందుగొట్టించింది నేనే! అయినేరోళ్ళ కరంటు మిసిను సెడిపోతే అది రిపేర్జేసుకోనొచ్చేదాకా మోట తోలిందీనేనే ఈ పొద్దీ పంటింత బాగా పణ్ణాని కొచ్చిం

దాపరికం!

–ఏ.వి.ఎమ్.





### అభివృద్ధి

ఇంటర్‌వ్యూ కెళ్ళాడు సీతాపతి
పదేళ్ళ తరువాత భారతదేశం ఏ ఏ రంగాలలో అభివృద్ధి సాధిస్తుంది ?"
"జనానా, నిరుద్యోగరంగాలలో...."
చెప్పాడు సీతాపతి
—ఎస్. ఆనందరెడ్డి (ముక్కామల)

దంటే రెడ్డోరు రేపటెండ మొకం సూడక పొయ్‌నా. నాయుడు నాయుడమ్మతో సరసా లాడ్తా కుచ్చుణ్నా. సేవటోడ్చింద నేను. నాలాంబోళ్ళు. వాళ్ళేవో ఊరికే కుచ్చోని గాదెలూ, బొట్లూ, మెత్తులేసుకుంటా వుంటే, గొంతుమించి కొచ్చినపుడు ఒక్కొక్కయ్యిలో రొండుపొళ్ళ గింజిలు పులుంకుంటే కొంప లేవన్నా మునిగిపోతాయా ? వాళ్ళకేవన్నా కూటిగ్గుడకు లోపై పోబోతిందా ?

ఇట్లనుకొనే కుండికి నాకేడలేని తెంపొచ్చింది.

లేసినా, సూపాన్నె తదూరం అట్టా యిట్టా మాసినా. పురుగు మెదల్లేదు. తలపైకెత్తి మాసి.. సుక్కనడిమిట్ట కొచ్చింది. అదే అదుననుకుణ్ణా. ఒక్కూపులో పొయ్యి నాయిడోళ్ళకయ్‌ల మిందపణ్ణా. రొండోదెలుపులువు కునేకుందికి రొండు దోసిళ్ళకెచ్చు తక్కువ లగా కుంచాని రాలాయి ఆడికాడ సాలనుకొని రెడ్డోరి మళ్ళో పణ్ణా. ఆడా వొక్కుంచాపికి తక్కువ లేకుండా పులుంకుణ్ణా. ఆణ్ణుంచి గొల్లగోయిందు కయ్‌లో పడి వొంచిన తలెత్తకుండా పులంతావుండా.

ఉణ్ణట్టుండి నా బుజంమింద బలంగా రొండు సేతులు పణ్ణాయి. నిలవనా నీరుగారిపొయ్‌నా. అంత వల్లపూట కూడా సెవట్లుపట్టేసినాయి. గొంతెండకపొయ్యింది. లేద్దామనుకుంటా వుంటే రొండ్రెక్కలూ పట్టుకోని పైకిలేపినారు లెయ్‌లేనోణ్ణి లేపినట్లుగా !

మూద్దును గదా?

గొల్లగోయిందు కొడుకులు సిద్దయ్య, గంగయ్య యాణ్ణుంచొచ్చినారోయేవో ! అంత రేత్రి పూట. సెరొక రెట్టోడ్పి పట్టుకోని గస వోస్తా వుండారు.

నిజం జెప్పద్దూ ? య... కొట్టుంటే ఆవడకొకడు పడుండేవోళు. ఏవయి పొయ్యిందో యేవో నాసెగితి వాళ్ళ సేతుల్లో పిల్లాయి పొయ్‌నా. పులివినొడ్లు కట్టా మూట న్నారు. కట్నాను. నడవరా ఊళ్ళో కన్నారు దూడ మాదిరోళ్ళింట నడ్చినాను ఊళ్ళో బజి గుడికాడి కొచ్చేటప్పిటికి 'పెట్రామూటక్కడ' అన్నారు. పెట్నాను అంతే ; అన్నదమ్ము లిద్దరూ అమాంతంగా పైనబడి రెక్కలిరిచి కూసానికేసి కట్టేసినారు. నెన్నోరు తెరిసుంటే వొట్టు.

ఆ మింద టీ సెంపాసెంపా అదరగొట్నారు. ఎగిరెగిరితన్నారు. కారికారి మొకానూసినారు. ఆ డి గూ డా కుదటపడకుండా యిప్పుడే యేవయింది గా నీ పని నాకొడకా ! తెల్లార్తే సూద్దువు నీగా ?' అనంటా అక్కణ్ణే గుద్దేసి పొణుకుణ్ణారు.

ఊరు నిద్దరపోతా వుండాది.

గుళ్ళో దేముడు కూడా నిద్దరపోతా వుండాడు

కొంపెపు కారాలు మిరాలు నూర్తా. కాకరించి వూస్తావుణ్ణె గొల్లగోయిందు కొడుకులు కూడా గురక పెడ్తా వుండారు.

రాతి కూసానికేసి కట్టేసినారని నేను బాధపళ్ళేదు. ఎగిరెగిరి తన్నారని నేనేడవలెదు. కారికారి వూసినారని తపనపళేదు. తెల్లార్తే వూళ్ళో వాళ్ళమొకవెట్లా మూసేది ? అద్దలుచ్చుకుంటేనే తలగొట్టేసినట్లవతావుండాది. తెల్లార్తే ఎట్లబ్బా ?

అట్లనివాకోసరం తెల్లారకుండా ఉంటిందా ?

పటవెగరబోతా వుంటే పూజారొచ్చినాడు. రాతి కూసానికి నన్నూసి నిర్లీవయ్ పొయ్‌నాడు.

"ఇదే వెంగటయ్యా ఊళ్ళో వాళ్ళకంతా నామదింటువే ? కళ్ళాలకాడ కావిలింటే నువ్వేవుండాలంటావుండె ! అట్లాంటోడికిదేం బతుకయ్యా ? కంచేసేను మేసినట్లాయెనె కత ! ఇదేమి నాయం ? ఇదేమికాలం ? కలికాలం కలికాలం ! అని నిట్టూర్చినాడు.

గొల్లగోయిందు కొడుకులు కొట్టింది సీవ కుట్టినట్లనిపించలా.

ఈ మాట్లింటావుంటే యీటిల్తో పొడ్చినట్లయింది.

'బోరో' మని యేడ్చేసినాను.

"యాడవద్దు నాయినా. యాడవద్దు, తలరాత తప్పించుకునేవాని కెవురితరం ?" అని గొణుగతా పూజారయ్య లోపలికి పొయ్‌నాడు.


గొల్లగోయిందు కొడుకులిద్దరూ కళ్ళగన్నె తెరిగి పళ్ళేసినారు. తుండు గుడ్డిదిలించి బుజానేసుకొని ఊళ్ళో ఒకరీ పక్కకు యింకొకరా పక్కకు పరిగెత్తినారు.

ఇంక జరగబొయ్యేదేవో నాకు తెల్సు.

ఊళ్ళో యింటికొక్కమణిసొచ్చి గుడికాడ సేర్తావుండారు.

సిగ్గు.... !

—ఏ.వి.ఎమ్.



"ఓరే ఎంగటా నీకేం బోయ్యేకాలం వొచ్చిందిరా. ఇడండిట్టా పన్జేసినావే మంచో దనిపించుకునేదానికి శానాకాలం పట్టిందిరా!"

"ఎంత మంచోడైతే మాత్రం వేంజేసేది? బొతెక్కడికిబోతింది. కొట్టాల్సిన పన్లే. తిట్టాల్సిన పన్లే. వాళ్ళమింద పెయ్‌జేసుకోనిదోవ బొయ్యే జగడం యింటిదాకా తెచ్చుకునెదెందుకు? కంప్లేంటాసి టేసినికిచేస్తే సెయ్యాల్సిన పనేందో వాళ్ళే సేసేస్తారు ఇంకా గూడేదైనా దొంగతనం నెత్తినబెడ్తే నా కొడుకు కత్తగారింట్లో అయిదార్నెలుండొస్తే సరిపోతుంది"

"ఉసిమికుపన్లే పాడూపన్లే మెట్టు తీసుకోని తలా ఒకేటు గొడ్తే నాకొడుక్కి బుద్దొస్తుంది"

మువ్వా వేసనుకుంటే యేంవిలాభం? ఊర్నాయంవొకటుండాదిగదా? సీవరంవోళ సిన్నంవరెడ్డేంవంటాడో యినద్దూ!"

అడ జేర్నోళు తలకొక్క తీరుగా మాట్లాడతా వుండారు.

అంతలో సీంవరవోళ సిన్నంవరెడ్డి రానే వచ్చినాడు

ఊళో అందరికీ అంతో యింతో కయ్యాగాల వుండాది. సీంవరంవోళ సిన్నంవరెడ్డికి తలకాయుండాది ఆయనకు జుట్లు పట్టించేదితెల్సు. అయితే ఎట్టా పట్టిస్తాడో ఎవరికీ తెల్దు ఆయినకు జుట్లడిపించేదానికీ తెల్సు అయితే ఎట్లాడిపిస్తాడే ... అందుకే ఆయినా పాయికట్టు జ... ...సతిలో పట్టుకున్నాడు మహన్నబావుడు కొరమాది...తి గగతాదొంగతనాల్జెయ్యిస్తాడు. శీరంగనీతుల్జెప్తా సిన్నంగా గుడిసెల్లో దూర్తావుంటాడు అయితే మాత్రవేం? ఆ పాయికట్టు అయినేసిన షల్లుదాట్దు.

పేరుకు సిన్నపరెడ్డయినా పెద్దరెడ్డి. నను జూసి పకపకా నవ్వినాడు.

ఆ పొద్దుట్నోనా తర్రాత సివిగి పొయ్యిందనుకున్నా.

నా కండ్లల్లో నీళ్ళు వలవలా నేర్రాల్నాయి

"ఏడస్తా వెందుకురా వెర్రినాయాలా. అట్లనుకుంటే ఈ దేశంలో సాన మందేడవల్ల, ఏ నా కొడుకేడస్తా వుండాడు ఓట్లేసి సంపిస్తే కొడుకులు పట్ట బొగులే నిన్నూ నన్నూ నిలబెట్టి వొల్చుకొని తింటావుండారే? వాళెంటికలెవురైనా పెరకతా వుండారా? నువ్వేందిరా! నాలుగు పొళ్ళు పొట్టు ...జలకు కక్కుత్తిణ్ణావు. దనికే కొంపలేంవో మునిగిపోయినట్టు ఊళ్ళోవో మహా యెగిరెగిరిపడ్తా వుండరు సాల్లాపుగనీ యిడ్చిపెట్టంరా"

దేముడు సాచ్చిగా సెప్తావుండా ఆ వూళో దేముడుగూడా ఆ సెగితిలేదు సిన్నంవరెడ్డి నోట్లో మా... నోట్లో వుండంగానే నా కట్లిడిపించినారు. తలొంచుకోని నిలబడుకుణ్ణా.

"ఇప్పుడీదేం వీ కొంపలంటక పోలేదు. గోరింతలి కొండ తగ్లేసుకోవాల్సిన పని లేదు. యింకా తలొంచుకోని నిలబడుకుణ్ణా వెందుకురా ఆ మూటెత్తుకోరా ఎంగటా ఏవీ జరగలెదనుకోని తిరిగి సూదకుంటా పొయ్యి కొంప జేరుకోరా"

'తిరిగి సూడకుంటా పోరా' ...న్నకుజెప్పి ఆయిన తిరిగి సూడకుండా పోయినాడు. ఆయినే పొయ్యేకుండికి ఊళ్ళోవాళ్ళెవోళ్ళాడ పోయినారు

మూటెత్తి బుజాన పెట్టుకున్నా.

అయితే యింటికి పొయ్యేదానికి కాలాళ్ళా! నేరుగా సీంవరంసిన్నంవరెడ్డింటికేపొయినా! మారాజు సావిట్లో కారేట్నగరం రాజామాదిరకాలు మిందకాలేసుకోని కుచ్చోనుండాడు

మూటెత్తకపొయ్ ఆయిన ముందరబెట్నా! కాళ్ళ మిందబడి దణ్ణంబెట్నా!

"లెయ్‌గా పిచోడాలెయ్" అన్నాడు.

లేసి, రొండడుగు లెనక్కేసి. సేతులు కట్కోని నిలబడు కుణ్ణా.

పడ్లమూట ఈడింవాడ్డించి యీడి పొయ్యింది. ఆ యీడి పోయినమూటన్నె కాసింత సేపు సూసినాడు ఆ మిందట మూట సరిగ్గా కట్టుకోరా అన్నాడు కట్టుకున్నాను

"ఓరే పిచోడా సేతగానమ్మకు సెప్తకాద కొప్పన్నారు ఈ రొండు మూడు గుంచాలొడ్లగింజి వొక్కయ్యిలోనేవలుంకోనుంటే పోలా?- ఇన్ని కయ్యిల్లేకెందుకు పొయినావురా? యాణ్ణో ఒక సోట్నే అయ్యింటే పనీసలీసు. వొంటికి సుకంవు. నాయానికి



## కూడదు

గోపాల్ చాలా చురుకైన కుర్రాడు


"ఏరా నువు స్కూల్లో సరిగా చదవడంలేదనీ, అల్లరి చేస్తునావనీ, షికార్లు కొడుతున్నావని మీ మాస్టారు చెప్పారు" గదమాయించాడు తండ్రి రాజారావు

"నువు ఆఫీసులో పని సరిగ్గా చెయ్యడం లేదనీ, లంచాలు తీసుకుంటున్నావనీ నీతోటి గుమస్తా చెప్పాడు. వాళ్ళలాగే చెబుతారు; మనం పట్టించుకోకూడదు" అన్నాడు గోపాల్

—ఎ. సత్యప్రసాద్ (బండారులంక)

బంక

—పండరినాధ్



బొయ్యి అన్నాయంగా యిరక్కపోతివి గదా నీయమ్మా బిడవా?"

సత్తింగా సెప్తావుండా. నా తలకాయి తిరిగి పొయ్యింది. రొండు మూడు కయ్యిల్లో గింజలు పులుంకునింది నాకూ పైనుండేవోడికీ తప్పితే నరమానవుడికి తెల్దు. తెల్సుకున్నాడు గదన్నా మొనగోడు? అందుకేగదా మహన్నబావుడు. ఆ పాయి కట్నంతా అరిసేతిలో పెట్టుకున్నాడు

నేనిట్లా ఆలోచిస్తావుంటే-

"యాంవార్తే అందరూ దొంగనాకొడుకు లేరా! ఆ మాటకొస్తే ఈ దేశంలో వాణ్ణోరీడు. ఈణ్ణోరోడు కొట్టకుండా బతికే నాయాలెవుడు? ఇదంతా నువ్వేంపీ మణుసులో పెట్టుకోబోక. పో పో"

ఎయ్యేనిగిల బలంవొచ్చేసింది, నాకా మాట్లింటా వుంటే!

వొంగివొంగి దండాలు పెట్నా. మూటెత్తుకోని ఎలబార్నా, ఆయినింటి కడప దాట్తావుండా

"ఒరే ఎంగటా?"

ఆయన పిలిసేకుండికి తిరిగి సూసినా!

"ఇంటికిబోతానే నీ కూతుర్నిట్టా పంపించురే"

గాదిగుండు నా నెత్తిమిందనే పణ్ణట్టయింది. నిల్దాక్కోని నిలబళ్ళేకపొయ్‌నా. అట్లానే విలువు గుడ్లేసి సూస్తావుంటే-సిన్నంవరెడ్డి నోర్నవ్వేతావుండాది నొసులెక్కిరిస్తావుండాది. ఏంవి సెప్పేదానికి వోరాడకుండా అట్లానే సూస్తావుండా!

"ఎంముకురాట్ల బావురుబిలి సూసినట్లు సూస్తావుండావే! ఇప్పుడేం కొంపమునిగిపొయ్‌నాయని. మీయమ్మ ఊళ్ళోలేక వారం దినాలయింది. ఇంట్లో పన్నేసేదికూడా జరం తగిలిందని ఆసిపత్రిలో పొణుకుణ్ణింది ఇంట్లో ఆడమణిసి [illegible] యిల్లూ వొళ్ళూ ఎట్టెట్లో వుండాది. పో పో బిన్నెపొయ్యి నీ కూతుర్ని పంపించు. ఈడెవురూదాన్ని పెరుక్కోని తి[illegible] యరుగనీ పోరా"

ఆ కండల్లో కొవ్వూ, ఆ పెదాలమీద నవ్వు సూస్తావుంటే వోడు పెరక్కతింటాడో లేదో తెల్సిపోతానేవుండాది.

ఒక్క సెణవాడ నిలబళ్ళేకుండా వొచ్చేసినా!

ఇప్పుడేంజెయ్యాల? ఎవుర్తో సెప్పుకోవల్ల? తలెత్తుకోని తిరగలేకుండావుంటే తలపోసకునే దానికి తావెక్కడ దొరుకుతుంది?

నరమానవుడిమింద నమ్మకం బొయ్యింది

కాలేంవో నిలబళ్ళా కడుపేంవో రగల్తావుండాది. ఏంజేసేది? పేదోడి కోపం పెదానికే సేటు!

ఉణ్ణట్టుండి మణుసులో వొకాలోసిన తట్టింది. అట్టాయిట్టా సూడకుండా పరిగెత్తినా కాలికొద్దీ పరిగెత్తినా. మా తల్లి మారెమ్మ గుడికాడికి పరిగెత్తినా వడ్లగింజల మూటా తల్లి పాదాలకాడ బెట్నా. సాష్టాంగ పణ్ణా.

"అమ్మా! మారెమ్మతల్లీ నా బిడ్డ నత్తగారింటికి పంపించాలనుకుణ్ణా. నేనే అత్తగారింటి పొయ్యేగతిబట్టింది. అదెట్లో తప్పొయ్యిందనుకుంటే- ఆ బిడ్నింకొకత్తగారింటికుంపాలొల్సిచ్చింది. నువ్వే జెప్పు తల్లీ? నేను కన్నానా? కక్కినానా పీల్లమిందికి పంపాల్సిన బిడ్డను తెల్సి తెల్సి వోడి నోట్లో ఎట్లేసేదమ్మా?- అంతకంటే సావు మేలు కదా? వాడగ్గిరికి పంపించలేను పంపించకపోతే యింకీ వూళ్ళో బతకలేను ఈ వూరు గాకపోతే యింకొకూరనుకుంటే తాతముత్తాతలకాలాన్నుంచి ఈ మట్నే నమ్ముకుంటిని. నీ పాదాలకాణే బతికినాంగదమ్మా. ఇప్పుడెట్టా



గేటు

"రైలు వచ్చేటప్పుడు గేటు ఎందుకు వేస్తారు?" అడిగాడు రాము. కృష్ణని.

"తెలీదా, బండి రోడ్డుమీదకి దూసుకు రాకుండా ..." చెప్పాడు కృష్ణ.

- జి రామ్మోహన్ (కొత్తగూడెం)

జెయ్యమంటావ్ సెప్పుతల్లీ!"

ఆ తల్లి ముందరపడి అల్లాడ్డాను పొల్లాడ్డాను అల్లాడ్తాపొల్లాడ్తావుంటే యాందో 'టప్' మని కిందబడింది.

లేసి సూద్దునుగదా? అమ్మ ముందర నిమ్మకాయిజెక్క నిలబెట్న పట్టాకత్తి నా ముందర పడుండాది. ఆ కత్తిన్జూసేకుంటికి నా కెక్కళ్ళేని దయిర్నం వొచ్చేసింది

కండ్లల్లో పచపచ నీళ్ళుగార్తావుండాయి.

"అమ్మా! మారెమ్మా ఇది నా మాటగాదు. నీ మాటతల్లీ. ఇది నా బుద్ధిగాదు. నీ బుద్ధి తల్లీ! ఇంక నా బిడ్డ నా బిడ్డగాదు నీ బిడ్డ తల్లీ!- ఉత్తరవిచ్చినావుగదమ్మా నువ్వే ఉత్తరవిస్తే యింక నాకేం బయంం తల్లీ

కత్తి సేతికి తీసుకుణ్ణా!

అయ్యలారా అమ్మలారా!

పాలన్నం తినే పరమాత్ముళ్ళు మీరు!

మంచీసెడ్డా తెల్సిన మహన్నబావుళ్ళు మీరు!

సెప్పండి మీరే సెప్పండి!-

నాత్తవయితే సెప్పుసేతికి తీసుకోండి. ❋

తప్పక చదవండి!

క్షణక్షణం సస్పెన్స్‌తో ఆంధ్రజ్యోతి వారపత్రిక పాఠకలోకాన్ని ఎంటర్‌టైన్ చేస్తూ ఎన్‌లైటెన్ చేసిన యండమూరి వీరేంద్రనాథ్ ఫెంటాస్టిక్ సీరియల్ నవల.

అభిలాష - రూ 20.00

మీ దగ్గరి బుక్‌స్టాల్స్‌లో అడగండి. లేకపోతే అడ్వాన్సు పంపిన V.P.P. లో పంపగలము.

నవభారత్ బుక్ హౌస్ ఏలూరురోడ్ విజయవాడ-2